అణగారిన వర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్

భూపాలపల్లి రూరల్: అణగారిన వర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్ అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి రేనుకుంట్ల కొమురయ్య మాదిగ, జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య అన్నారు. జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ (టీఎస్) ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు జిల్లా కేంద్రంలోని సంఘం మిత్ర డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు లచ్చయ్య, సంఘం నాయకులు కల్లెపు రాజు, రాజేష్, మొగిలి, రాజశేఖర్, ఆనంద్ పాల్గొన్నారు.


భూపాలపల్లి రూరల్: జగ్జీవన్ రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మొగుళ్లపల్లి: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంతో పాటు గ్రామపంచాయతీలో బాబు జగ్జీవన్‌రావు జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీఓ వినోద్‌కుమార్ జగ్జీవన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పేద దళిత కుటుంబంలో పుట్టి దళితుల హక్కుల సాధన కోసం కృషి చేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో యార సంజీవ రెడ్డి, సర్పంచ్ మోటె ధర్మారావు, ఎంపీటీసీ ఎర్రబెల్లి వనితపున్నంచందర్‌రావు పాల్గొన్నారు.

మల్హర్: మండల కేంద్రంలోని తాడిచర్ల గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేసారపు నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్, అక్కపాక సమ్మయ్య, రామిడి గట్టయ్య, అజ్మత్‌అలీ, రామిడి శ్రీనివాస్, బండి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల(రేగొండ): జగ్జీవన్‌రామ్ ఆశయాలను కొనసాగించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. రేగొండ మండల కేంద్రంలో జగ్జీవన్ రామ్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకుడు చిలివేరు సంపత్ చిలువేరు సంపత్ మాట్లాడుతూ.. దేశంలో వలసవాదానికి వ్యతిరేకంగా జరుగుతున్న స్వాతంత్ర్య ఉద్యమ పోరాటంతో పాటు, కుల నిర్మూలన, సామాజిక సంస్కరణ ఉద్యమాల్లో కీలకంగా పని చేసిన నాయకుడని అన్నారు. రమేష్, రాంచందర్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

కాటారం: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పంతకాని సమ్మయ్య ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పంతకాని సమ్మయ్య, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మహేశ్ రవీందర్‌రావు, కాంగ్రెస్ నాయకులు కుమ్మరి అశోక్, గడ్డం కొంరయ్య, కోటి, వాసు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: మాజీ ఉప ప్రధాని జగ్జివన్‌రామ్ సేవలు మరువలేనివని అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పుల్ల మల్లయ్య అన్నారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్ లో ఆ సంఘం మండల అధ్యక్షులు బొడ్డు ప్రభాకర్ అధ్యక్షతన జగ్జీవన్ రామ్ జయంతిని నిర్వహించారు. సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త, భారత దేశానికి ఉప ప్రధానిగా ఎన్నో సేవలు అందించారని కొనియాడారు. అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా సంస్కృత కార్యదర్శి జన్నే యుగేందర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గుర్రం రాజేందర్, మండల అధ్యక్షుడు పుల్ల ప్రతాప్, సరిగొమ్ముల, ఏవైఎస్ మండల నాయకులు గుర్రం రాజమౌళి, గురుకుంట్ల కిరణ్, గుర్రం తిరుపతి, కట్కూరి రమేష్ పాల్గొన్నారు.

మహదేవపూర్: జగ్జీవన్‌రామ్ జయంతిని మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక పీహెచ్‌సీలో పండ్లు పంపిణీ చేసి, రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ గుడాల అరుణ, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గంట చంద్రశేఖర్, బీఆర్ఎస్ నాయకులు ప్రకాష్, సూరారం సర్పంచ్ లక్ష్మారెడ్డి, పలిమెల సర్పంచ్ జవ్వాజి పుష్పలత, రమేష్, దళిత సంఘాల సీనియర్ నాయకులు ధర్మయ్య, జక్కయ్య, శివరాజు, సమ్మయ్య, సమ్మయ్య, రవితేజ, ఎమ్మార్పీఎస్ టౌన్ ప్రెసిడెంట్ కుమార్ ఉన్నారు.


కాటారం: జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎంపీపీ


మహదేవపూర్‌లో..


మొగుళ్లపల్లి పంచాయతీ కార్యాలయంలో..


మొగుళ్లపల్లి: ఎంపీడీఓ కార్యాలయంలో..


మల్హర్‌లో..


రేగొండలో..


చిట్యాలలో..

క్లుప్తంగా

నియామకం


దేవదాసు, ఉపాధ్యక్షుడు


మల్లేశ్, ముఖ్య సలహాదారుడు

కాటారం: ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టుల యూనియన్ జిల్లా కమిటీలో కాటారం మండలం నుంచి పలువురు జర్నలిస్టులకు చోటు కల్పించారు. ఈ మేరకు యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంథని సమ్మయ్య నియామక ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా గంట దేవదాస్, ముఖ్య సలహాదారుడిగా మెండ మల్లేశ్, సహాయ కార్యదర్శిగా మంత్రి రాజబాబును నియమించారు. తమ నియామకానికి సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంథని సమ్మయ్య, జిల్లా అధ్యక్షుడు బండ మోహన్, కార్యదర్శి అంబాల సంపత్‌తో పాటు నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. వీరి నియామకంపై మండల పాత్రికేయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ స్వాధీనం

చిట్యాల: మండలంలోని మానేరు వాగు నుంచి ఏలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ బుధవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. జడల్‌పేట క్రాస్ వద్ద పోలీసులు తనిఖీ చేస్తుండగా ఏలాంటి అనుమతి పత్రాలు లేకుండా నైన్‌పాక మీదుగా ఇసుకను తరలిస్తుండగా పట్టుకున్నట్లు పేర్కొన్నారు. గిద్దెముత్తారం గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్, ఓనర్ కోమ్ముల నర్సింగంపై కేసు నమోదు చేసి ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ తనిఖీలో పోలీస్ సిబ్బంది ఏఎస్సై మధుసూదన్, అశోక్, అస్లాం జానీ, లింగన్న, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి



మహదేవపూర్: అప్పులు బాధతో జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని సూరంలో బుధవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూరారం గ్రామానికి చెందిన నాగుల మహేష్(28) వరికోత మిషన్ కొనుగోలు చేశాడు. అది సక్రమంగా నడవకపోవడంతో నష్టానికి విక్రయించి అప్పులు చేశాడు. దీంతో చేసిన అప్పులు తీర్చాలని తీవ్ర మనస్తాపం చెంది ఈనెల 2న రాత్రి పురుగుల మందు తాగి అదే గ్రామానికి చెందిన ములకల మధుకర్ దగ్గరికి వెళ్లి పురుగుల మందు తాగినట్లు చెప్పాడు. మధుకర్ వెంటనే మహదేవపూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మహేష్ మృతిచెందాడు. మృతుడి తల్లి నాగుల పోసక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. కాగా మృతదేహం వద్ద బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, కాటారం పీఏసీఎస్ చైర్మన్ చల్ల నారాయణరెడ్డి నివాళులర్పించారు.

వ్యక్తిపై కేసు నమోదు

మహాముత్తారం: కర్రతో దాడిచేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు బుధవారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గండికామారం గ్రామ పంచాయితీ పరిధిలోని చింతలపల్లి గ్రామానికి చెందిన కోటగిరి శ్రీమాన్ మిషన్‌భగీరథ ఏఈకి గ్రామంలోని నల్లా కనక్షన్‌ల విషయంలో చర్చిస్తున్న క్రమంలో శ్రావన్‌రెడ్డి కర్రతో దాడిచేయడంతో శ్రీమాన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. శ్రీమాన్ ఫిర్యాదు మేరకు శ్రావన్‌రెడ్డిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పోలీస్ వాహనం బోల్తా



స్టేషన్‌ఘన్‌పూర్: మండల పరిధి ఛాగల్లు శివారు శివారెడ్డిపల్లి సమీపాన పోలీసు వాహనం బోల్తాపడిన సంఘటన బుధవారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. భూపాలపల్లికి చెందిన పోలీస్ ఎస్కార్ట్ వాహనం చర్లపల్లికి వెళ్లి తిరిగి భూపాలపల్లికి వస్తుండగా జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ మండలం ఛాగల్లు, శివారెడ్డిపల్లి గ్రామాల మధ్య జాతీయ రహదారిపై వాహనం టైరు పేలింది. దాంతో అదుపుతప్పిన వాహనం రహదారి పక్కన ఉన్న చెట్లలోకి వెళ్లి బోల్తాపడింది. అనంతరం స్థానికుల సహాయంతో వాహనాన్ని బయటకు తీసి తీసుకెళ్లారు. అయితే ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదని ఘన్‌పూర్ పోలీసులు తెలిపారు.

బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం


భూపాలపల్లి అర్బన్: బండి సంజయ్ దిష్టి బొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

భూపాలపల్లి అర్బన్: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మను జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్ మాట్లాడుతూ.. జాతీయ పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న సంజయ్ పదో తరగతి ప్రశ్నపత్రాన్ని లీక్ చేసే స్కామ్‌లో ఉండటం సిగ్గుమాలిన చర్యన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణిసిద్దు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్‌కుమార్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

మహదేవపూర్: పదో తరగతి హిందీ పేపర్ లీకేజీ విషయంలో ప్రధాన సూత్రధారి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. మండల కేంద్రంలో బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థుల జీవితాలతో బీజేపీ నాయకులు చలగాటం ఆడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీపతి బాపు, కాటారం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పెండ్యాల మమత మనోహర్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు లింగాల రామయ్య, మండల ప్రధాన కార్యదర్శి కిరణ్, యూత్ మండల అధ్యక్షుడు అలీమ్ ఖాన్, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మహేష్, కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ పద్మ, నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి శేఖర్ పాల్గొన్నారు.


మహదేవపూర్‌లో..

తీన్మార్ మల్లన్న టీం సభ్యుల ర్యాలీ

మల్హర్: తీన్మార్ మల్లన్న అక్రమ అరెస్ట్ నిరసనగా మండలంలోని తాడిచర్లలో తీన్మార్ మల్లన్న టీం సభ్యులు ఎడ్లబండ్లతో బుధవారం ర్యాలీ నిర్వహించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు రవి పటేల్, మండల అధ్యక్షుడు ఆర్ని రాజబాబు, ఉపాధ్యక్షుడు మోహన్‌లు మాట్లాడుతూ.. మల్లన్న అక్రమ అరెస్ట్‌కు నిరసనగా 20 ఎడ్ల బండ్లతో రైతులతో కలిసి ర్యాలీ నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాడని అరెస్ట్ చేయడం మంచిది కాదని తీన్మార్ మల్లన్న వెంట రైతులు, ప్రజలు, 7200 తీన్మార్ మల్లన్న టీంకు అండగా నిలుస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మోహన్, మండల, జిల్లా కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.


ఎడ్లబండ్లతో ర్యాలీ నిర్వహిస్తున్న టీం సభ్యులు

ఆర్టీసీ బస్టాండ్‌లో తాగునీటి సౌకర్యం

భూపాలపల్లి అర్బన్: జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికుల కోసం ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశాల మేరకు తాగునీటి సౌకర్యం కల్పించి ఫ్రీడ్జి ఏర్పాటు చేసి చల్లటి నీటిని పంపిణీ చేస్తున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రతిమరెడ్డి తెలిపారు. వేసవికాలం నేపథ్యంలో ప్రయాణికులు తాగునీటికి ఇబ్బందులు పడకుండా, ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లకు ఎండ తీవ్రత నుంచి ఉపశమనం కల్పించేందుకు ప్రతీ రోజు మధ్యాహ్నం చల్లటి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయాలని ఎండీ ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. వారి ఆదేశాల మేరకు తగిన ఏర్పాట్లు పూర్తి చేసి సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. ఆర్టీసీ సేవలను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. త్వరలో కాళేశ్వరం, మహదేవపూర్ బస్టాండ్‌లో కూడా ఫ్రీడ్జిలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.


డ్రైవర్లకు మజ్జిగ ప్యాకెట్లు అందజేస్తున్న డీఎం

నిందితులను కఠినంగా శిక్షించాలి

కాటారం: పదో తరగతి పేపర్ లీకేజీకి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని యూఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు గంట సర్వేశ్, కార్యదర్శి బోనాల సునీల్‌చారి ఒక బుధవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. పరీక్షలు ప్రారంభమైన మొదటి రోజే పది నిమిషాలకే వాట్సప్‌లో పేపర్ ప్రత్యక్షమవడం పలు అనుమానాలకు తావిస్తుందని ఆరోపించారు. ఆ ఘటన మరవకముందే హిందీ పేపర్ కూడా లీకేజీ అవడం విద్యార్థిలోకాన్ని నిర్ఘాంతపోయేలా చేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది విద్యార్థులు ఇన్ని రోజులు కష్టపడి చదువుకొని పరీక్షలు రాస్తున్న సమయంలో ఇలా పేపర్ లీకేజీ వ్యవహారం చోటు చేసుకోవడం వారికి తీవ్ర అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. భవిష్యత్‌లో విద్యార్థులకు పరీక్షలపై విశ్వాసం పోయే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి దోషులను శిక్షించాలని లేకుంటే యూఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని పలువురు బీజేపీ నాయకులు పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్టును నిరసిస్తు నాయకులు మండల కేంద్రాల్లో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను బుధవారం దహనం చేశారు. అలాగే బండి సంజయ్ అరెస్ట్ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తు చర్యలో భాగంగా బీజేపీ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకులే ప్రశ్న పత్రాలను లీక్ చేసి, బీజేపీ నాయకులే లీక్ చేసినట్లు చిత్రీకరించడం నీతిమాలిన చర్య అని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాట మాడుతున్నారని, రానున్న రోజుల్లో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

– సాక్షి నెట్‌వర్క్


గోరికొత్తపల్లిలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు


మొగుళ్లపల్లిలో..


కాటారంలో..



రేగొండ పోలీస్ స్టేషన్‌లో నాయకులు


టేకుమట్లలో..


మల్హర్‌లో..


మహాముత్తారంలో..


కాటారంలో..


మహదేవపూర్‌లో..

పరామర్శ

ములుగు రూరల్: ములుగు మండలంలోని పాల్‌సాబ్ పల్లికి చెందిన పోలు వినయ్, మాదారపు ఐలయ్య, బండారుపల్లికి చెందిన ఈర్ల తిరుమల ఇటీవల మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే ధనసరి సీతక్క బుధవారం పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఆమె వెంట టీపీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్, యూత్ అధ్యక్షుడు బానోత్ రవిచందర్, మండల అధ్యక్షుడు చాంద్‌పాషా, ఆకుతోట చంద్రమౌళి, రేవంత్‌యాదవ్, మావురపు తిరుపతిరెడ్డి, సర్పంచ్ అహ్మద్‌పాషా, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మర్రి రాజుయాదవ్, రాజయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

విద్యుత్ కోతలతో ఇబ్బందులు

మహాముత్తారం: మండలంలోని మహాముత్తారం, ములుగుపల్ల ఫీడర్ చానల్లో త్రీఫేస్ కరెంట్ అంతరాయం ఏర్పడుతుందని దీంతో వ్యవసాయ అవసరాలకోసం ఇబ్బంది పడుతున్నామని రైతులు మండలకేంద్రంలోని సబ్‌స్టేషన్ వద్ద బుధవారం నిరసన వ్యక్తం చేసి సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. విద్యుత్ సరఫరా సరిగ లేకపోడంతో పొలాలు ఎండిపోయె పరిస్థితినెలకొందని పేర్కొన్నారు. అధికారులు స్పందించి త్రీఫేస్ కరంటు కటింగ్ లేకుండా సరఫరా చేసి ఇబ్బంది కలుగకుండా చూడాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో రైతులు మార్క బాపు, శ్రీపతి సత్యం, బుర్రి నర్సయ్య, గడ్డం రాజమల్లు, చిటూరి అశోక్, రాజునాయక్ తదితరులు ఉన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న రైతులు

బాధిత కుటుంబాలకు భరోసా

మంగపేట: మండలంలోని మల్లూరుకు చెందిన బరుపటి జ్యోతికి అనారోగ్యంతో బాధపడుతుంది. దీంతో బాధితురాలికి వైద్య ఖర్చులకు ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్, మంగపేట జ్వాలా యూత్ ఆధ్వర్యంలో దాతల నుంచి సేకరించిన రూ.29,000 నగదును బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జ్వాలా యూత్ అధ్యక్షుడు కోడెల నరేష్, బాబా యూత్ సభ్యులు పాల్గొన్నారు.

బియ్యం అందజేత

ఏటూరునాగారం/మంగపేట: మంగపేట మండలం రమణక్కపేటకు చెందిన వెల్పుల భారతి భర్త వదిలేసి మరో వివాహం చేసుకున్నాడు. ఈ క్రమంలో ఇద్దరు పిల్లలతో ఒంటరిగా జీవిస్తుంది. భారతి ఉంటున్న ఇల్లుకు ఉన్న మట్టి గోడ కూలి భారతి కాలుపై పడి విరిగిపోయింది. దీంతో ఎలాంటి జీవనాధారం లేని ఆ కుటుంబానికి ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్, మంగపేట జ్వాలా యూత్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.